**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు　జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు　మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## పారదర్శకంగా వృత్తి పన్ను వసూళ్లు

**ఏప్రిల్ 1 నుంచి వృత్తి పన్ను వసూలు**

**రాష్ట్ర పన్నుల జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్**

**విజయవాడ,మార్చి 26:** వృత్తి పన్ను వసూళ్లను సరళీకృతం చేసి మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని విజయవాడ 1, 2 డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వృత్తి పన్నుదారుల నుంచి పన్నుల వసూలును పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూళ్లను వాణిజ్య పన్నుల శాఖకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.63 జారీచేసిందని, ఇది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందన్నారు.


సంపుటి : 1　సంచిక : 240　గురువారం 27-03-2025　ఎడిటర్ : ముఖేష్ వీరంటి　పేజీలు: 2　వెల : 5 రూ/.


# ఉప ఎన్నికలు రావు

**ఉప ఎన్నికల ప్రచారంపై సిఎం ఘాటు వ్యాఖ్యలు**

**బిఆర్ఎస్ బాటలో మేం నడవడం లేదన్న సిఎం రేవంత్**

**సిఎం వ్యాఖ్యలపై అసెంబ్లీలో**

**బిఆర్ఎస్, ఎంఐఎం ఆందోళన**

**హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం సుప్రీంకోర్టులో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా మాట్లాడుతారని ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం సభలో ఆందోళనకు దిగాయి. స్పీకర్ పోడియం ఎదుట బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. కోర్టు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సీఎం సభలో ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. వెంటనే కలగజేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాల నిరసనలను తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి కోర్టు తీర్పు గురించి మాట్లాడలేదని.. కేవలం ఫిరాయింపుల విషయంలో గతంలో మాదిరిగానే వ్యవహరిస్తామని అన్నారని వివరణ ఇచ్చారు. సీఎం మాట్లాడిన దాంట్లో తప్పేమి లేదని.. ఉప ఎన్నికలు వస్తాయని బయట బీఆర్ఎస్ నాయకులు చేస్తోన్న బెదిరింపుల గురించి మాత్రమే మాట్లారని శ్రీధర్ బాబు స్పష్టత ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్లో కూడా ఇలాంటి అంశంపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. జ్యుడిషియరిని విమర్శించే హక్కు పార్లమెంట్‌లో కూడా ఉంటుందని అన్నారు. మంత్రుల వివరణతో సంతృప్తి చెందని బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు నిరసన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అంతకుముందు సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. ప్రతిరోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. 2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో ఎలాంటి సంప్రదాయం ఉందో అదే సంప్రదాయాన్ని మేం ఫాలో అవుతున్నాం అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇచ్చింది. మేం ఎలాంటి పదవులు ఇవ్వడం లేదు. వాళ్ల అడుగుజాడల్లో మేం నడవడం లేదు. ప్రతి రోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉంది. తెలంగాణలో ఎలాంటి ఉప ఎన్నికలు రావు. ఎమ్మెల్యేలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు.. అభివృద్ధిపైనే ఉందని అన్నారు. ఉపఎన్నికలు రావని ఖరాఖండిగా ప్రకటించిన సీఎం, అసెంబ్లీ సభ్యులు ఎవరూ ఈ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఉపఎన్నికలపై ఊహాగానాలు చేస్తున్నవారికి సమాధానం ఇస్తూ, ఇలాంటి అంశాలపై కాకుండా ప్రజా సమస్యలపై దృష్టిపెట్టడం మేలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇతర పార్టీ నేతలు తమ పార్టీలోకి వచ్చినా, మళ్లీ వెనక్కి వెళ్లినా, వాటితో సంబంధం లేకుండా ఉపఎన్నికలు జరిగే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ అభివృద్ధి తన ప్రాధాన్యత అని స్పష్టం చేసిన సీఎం, ఉపఎన్నికల గురించి చర్చించేందుకు తన సమయం వృథా చేసుకోవడం లేదు అని చెప్పారు. ఈ అంశం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, తీర్పు వచ్చిన తర్వాత తాము దానిని స్వీకరిస్తామని చెప్పారు. ఇక, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరడం,



ఆ వ్యవహారం హైకోర్ట్, సుప్రీంకోర్టుకు వెళ్లడం, త్వరలో కోర్టు తీర్పు రాబోతుందన్న వార్తలతో తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. వీరు రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లాల్సి వస్తుందని ఊహాగానాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బీఆర్ఎస్ నేతలు కొంత ఊపిరి పీల్చుకునే పరిస్థితి వచ్చింది. రాష్ట్ర రాజకీయాల్లో కొనసాగుతున్న అనిశ్చితి పట్ల ఆయన చేసిన ప్రకటనతో ఉపఎన్నికలపై వదంతులకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి.

## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

**30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు**

**మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు**

**తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం**

**అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్,మార్చి26:** రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవనెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను



అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

**- స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు**

**- మీడియాతో విపక్షనేత రాహుల్**

**న్యూఢిల్లీ,మార్చి26:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం



ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడం లేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

# అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు

**సభా నిబంధనలకు విరుద్ధంగా సిఎం ప్రకటన**

**పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు**

**అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు**

**హైదరాబాద్,మార్చి26:** పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరుగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు- ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్



ప్రభుత్వం కోట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చిందని, వాటిని కాపాడకుండా అమ్మితే ఎలా అన్నారు.

## కాళేశ్వరం ఎలా వినియోగించాలో చూపిస్తాం

**చేతగాకపోతే తప్పుకోవడం మేలు**

**దోచుకోవడం..దాచుకోవడం కాంగ్రెస్ నైజం**

**ఎండిన పంటపొలాలను పరిశీలించిన జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట,మార్చి26:** కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. బుధవారం చివ్వెంల మండలం మొగ్గాయగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సోయిలేకుండా ప్రవర్తిస్తోందని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ తీసుకున్నడు.. కానీ దానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పాలన చేతగాక పోతే మాకు అప్పగించండి.. కాళేశ్వరం నీటిని ఏ విధంగా విడుదల చేయాలో చేసి చూపిస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో తెలంగాణను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా చేశాడని.. కాంగ్రెస్ వచ్చాక ఆర్థిక రంగం మొత్తం కుదేలై వెనకబడే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఈ ఏడాది ప్రజల ఖజానాకు రావాలసిన రూ.15 వేల కోట్ల డబ్బులు మీ జేబుల్లోకి పోయిందని స్పష్టంగా అర్థమవు తుందని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ పడ్డ పదేళ్ల కష్టం నామరూపల్లే లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో అభివృద్ధి చేసి చూపిస్తే సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సాగునీరు ఇస్తే కొన్ని పొలాలైనా చేతికొచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ పథకంలో... అడ్డగోలుగా చెల్లింపులు

## నామమాత్రంగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించిన అధికారులు

## సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆసక్తికర విషయాలు వెల్లడి

**తొవ్వ, నెల్లికుదురు, మార్చి 26:** కంచె చేను మేస్తే కాపు కాసేది ఎవరు? అన్న సామెతను నిజం చేసేలా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చెల్లింపులు చేసిన తీరు తేటతెల్లమవుతుంది. మండలంలోని 36 గ్రామపంచాయతీలో2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు గాను గ్రామాల్లోసామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు చేపట్టి వివరాలను సేకరించి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి మధుసూధన రాజు గ్రామాల్లో జరిగిన తనిఖీ వివరాలను బృందం నుంచి అడిగి తెలుసుకున్నారు. కాగా ఆసక్తికర విషయాలను వారు వెల్లడించారు. పలు గ్రామాల్లో కూలికి వెళ్ళిన లబ్ధిదారుల సంతకాలు, ఆధార్, లేకుండానే చెల్లింపులు జరగడం, తో పాటు గ్రామసభ తీర్మానం లేకుండా పనులు నిర్వహించడం, ఎంపీడీవో ఎంపీవో సంతకాలు లేకుండానే మరికొన్ని పనులకు చెల్లింపులు జరిగినట్లు వారు వెల్లడించారు. అంతేకాకుండాపలు గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు జాబ్ కార్డులకు డబ్బులు వసూలు చేసినట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సైతం వసూళ్లకు పాల్పడినట్లు గ్రామాల్లో కూలీలు తెలిపిన వివరాలను ప్రజావేదిక దృష్టికి తీసుకువచ్చారు. హరితహారం పేరుతో మొక్కలు నాటినట్లు చూపి డబ్బులు కాజేసినట్లు వారు వెల్లడించారు. సామాజిక తనిఖీ ప్రజావేదికలో ప్రజాధనం ఏ మేరకు దుర్వినియోగం అయిందో అట్టి ధనాన్ని రికవరీ చేస్తామని అధికారులు చెబుతున్న అది ఏ మేరకు సాధ్యమవుతుందో మునుముందు చూడాల్సి ఉంటుంది. కాగా ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు గ్రామాల్లోని ప్రజలకు ముందస్తు సమాచారం రాకపోవడం, దీంతో ప్రజలు రాకపోవడంఅధికారులు నామమాత్రంగా ప్రజా వేదిక




నిర్వహణ చేసి అధికారులు చేతులు దులుపుకున్న రని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు ఎస్ఆర్పి కొమురయ్య, డి వి సి మన్మోహన్ రెడ్డి, ఏపీవో మాధవి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సామాజిక తనిఖీ బృందం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎంఎంటీఎస్ రైళ్లలో పానిక్ మోడ్ బటన్స్




**తొవ్వ : 26 మార్చి ,ఎల్బీనగర్ ప్రతినిధి:** మహిళల భద్రత కోసం దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం.పానిక్ బటన్ ప్రెస్ చేయగానే క్షణాల్లో రైల్వే పోలీస్ వచ్చేలా ఏర్పాట్లు.%త్రాఖీ% తో నిఘా ఏర్పాటు.ఎంఎంటీఎస్ రైళ్లలో భద్రతపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఆరా.ఇటీవల మహిళపై అత్యాచారయత్నం.ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ భాగ్యనగరం.ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా ఒక రైల్వే పోలీస్ అధికారి పర్యవేక్షణ.ఇకపై రైళ్లలో ఒక పోలీస్ తో బందోబస్తు ఏర్పాటు చేసిన రైల్వే పోలీసులు.

# హైదరాబాద్ అబిడ్స్‌లో పట్టుబడ్డ క్రికెట్ బెట్టింగ్ ముఠా




**తొవ్వ : 26 మార్చి ,ఎల్బీనగర్ ప్రతినిధి:** ఒక లింక్ ద్వారా బెట్టింగ్ నిర్వహించి,లాగిన్ %×ణ%, పాస్ పాస్‌వర్డ్‌లను అందిస్తున్న ముఠా.అబిడ్స్ బాంబే బార్‌లో నిందితులు రాందేవ్ లాధా, పవన్ అగర్వాల్ ని అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు.నిందితుల నుండి 1.36 లక్షల నగదు, 2సెల్ ఫోన్స్, 15 లక్షలు ఆన్‌లైన్ %×ణ%ల డబ్బును సీజ్ చేశారు.

# మా బజారుకు సిమెంట్ రోడ్డు వెయ్యరా..

## -మాపై ఎందుకు వివక్షా.. -కాకతీయ నగర్ కాలనీ వాసుల ఆవేధన.

**తోవ్వ, బయ్యారం, మార్చ్ 26.** బయ్యారం మండలంలో కాకతీయ నగర్ కాలనీలోని సీసీ రోడ్డు నిర్మాణంలో మా బజారు పై వివక్ష ఎందుకని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దువా శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే బురదమయంతో ఉంటుందని బయ్యారం గ్రామం ఏర్పడి నప్పటినుండి మా కాలనీ ఉందని అయినా పాలకుల వివక్షతో మా బజారుకు సిమెంట్ రోడ్డు వేయకుండా పక్షపాతం చూపుతున్నారని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు.ఇండ్లు లేని రియల్ ఎస్టేట్ భూములకు ఖాళీ ప్లాట్లు చేసిన ప్రాంతాలలో సిసి రోడ్లు వేసి బిల్లులు చేసుకున్న కాంట్రాక్టర్లు నిత్యం రద్దీగా ఉండే స్థానికులు తిరిగే మా బజారులో మాత్రం సిసి రోడ్డు వేయకపోవడం ఏమిటని



కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు వివక్షమాని,ప్రజా ప్రతినిధులు మాపై కరుణించి సిమెంట్ రోడ్డు వేయాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో భద్రమ్మ,కాసంఉమా,సుజాత,కళమ్మ,వెంకటప్పులు,రాంరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# సరూర్‌నగర్ అప్సర హత్య కేసులో పూజారికి జీవిత ఖైదు



**తొవ్వ : 26 మార్చి ,ఎల్బీనగర్ ప్రతినిధి:** సాక్ష్యాలను తారుమారు చేసినందుకు జీవిత ఖైదుతో పాటు 7 ఏళ్ల జైలు శిక్ష విధించిన కోర్ట్.అప్సరను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి చంపేసిన పూజారి. అప్సరను చంపి కారులో తీసుకువచ్చి వాటర్ ట్యాంకులో పూడ్చిపెట్టిన పూజారి.నాలుగేళ్ల పాటు అప్సరతో ప్రేమకలాపాలు పెళ్లి చేసుకోమని వెంటపడడంతో అప్సరను కిరాతకంగా చంపి పూడ్చిపెట్టిన పూజారి సాయి.పూజారి సాయికి జీవిత ఖైదు విధిస్తూ రంగారెడ్డి కోర్టు తీర్పు చెప్పారు.

# “అల్లూరి జిల్లా ప్రజా సంకల్ప వేదిక ప్రధాన కార్యదర్శిగా మూర్తి నియామకం “

**అల్లూరి జిల్లా,చింతపల్లి, తొవ్వ ప్రతినిధి. ( ప్రశాంత్ ) మార్చి 26 :** సమాచార హక్కు చట్టం(ఆర్‌టిఐ)కు అనుబంధంగా పనిచేస్తున్న ప్రజా సంకల్ప వేదిక సొసైటీకి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన పంపాన నరసింహమూర్తి(మూర్తి) నియమించబడ్డారు. మార్చి 23వ తేదీ ఆదివారం నాడు విశాఖపట్నం వేదికగా ప్రజా సంకల్ప వేదిక సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రంగసాయిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలువురు ప్రముఖ సామాజిక కార్యకర్తలు, హక్కుల పరిరక్షణ సంఘాల ప్రతినిధులతో ఆయా జిల్లాలకు నూతన కార్యవర్గాన్ని నియమించారు. అందులో భాగంగా అల్లూరి జిల్లాకు ప్రధాన కార్యదర్శిగా మూర్తిని నియమించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంకల్ప వేదిక సొసైటీ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం పనిచేయడం ఆనందంగా ఉందని, ప్రజా సంక్షేమానికి తన తోటి సభ్యులతో కలిసి అంకితభావంతో పని చేయనున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతంలో ప్రజలు తమ హక్కులను పూర్తిగా ఉపయోగించుకోవాలంటే, సమాచార హక్కు చట్టంపై స్పష్టమైన అవగాహన అవసరమని, ప్రభుత్వ వ్యవహారాలపై ప్రశ్నించే హక్కును ఈ చట్టం కల్పిస్తుందన్నారు. కానీ, చాలామందికి ఈ చట్టం గురించి సరైన అవగాహన లేకపోవడంతో, వారు తమ హక్కులను వినియోగించు కోలేకపోతున్నారని, ఈ నేపథ్యంలో, ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ విధానాలపై ప్రజలకు అవగాహన



కల్పించడం, పౌర హక్కుల పరిరక్షణకు కృషి చేయడం, అవినీతి వ్యతిరేక పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఒరిస్సా గంజాయి లేడీ డాన్ అరెస్టు




**తొవ్వ : 26 మార్చి ,ఎల్బీనగర్ ప్రతినిధి:** ఒరిస్సా కాళీకోట్ గ్రామానికి చెందిన సంగీతా సాహు అలియాస్ గీతా సాహును తెలంగాణ ఎస్టీఎఫ్ బృందం అరెస్టు చేసింది. నాలుగేళ్లుగా గంజాయి వ్యాపారంలో ఉన్న ఆమె సికింద్రాబాద్ రైల్వేలో ఒకటి, ధూల్‌పేట్‌లో నాలుగు కేసుల్లో నిందితురాలు. భువనేశ్వర్ సమీపంలో ఉంటూ వివిధ రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేసేది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఆదేశంతో ప్రత్యేక టీమ్ ఆమెను పట్టుకుని తెలంగాణకు తీసుకొచ్చింది.

# రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగ యువతకు ఒక వరం

## -కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్

**తొవ్వ, కేసముద్రం, మార్చి 26:**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ను తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కేసముద్రం మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కోరారు. మహిళలకు కుట్టు మిషన్లు,కిరాణం షాపు, బ్యాంగిల్ స్టోర్,బ్యూటీ పార్లర్ తో పాటు ఇతర అవకాశాలు ఉన్నాయి. పురుషులకు కూడా ఫోటో స్టూడియో, వాటర్ ఫిల్ బైక్ కు సంబంధించినవే గాక ఇంకా ఇతరత్రమైనవి చాలా ఉన్నాయి అవి కూడా తెలుసుకొని మీరు ఏదైతే వృత్తిని ఎంచుకుంటారో,ఏదైతే వ్యాపారాన్ని



చేయాలనుకుంటున్నారో ఆ వ్యాపారం పెట్టుకొని మీ కుటుంబ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆశిస్తూ ఈ అవకాశాన్ని తెలంగాణ ఎస్టీ,ఎస్సీ బీసీ మైనార్టీలకు క్రిస్టియన్స్ వారికి కూడ అవకాశం ఉన్నది కావున ప్రభుత్వం మనకు అవకాశం కల్పించినందుకు మనం సద్వినియోగపరుచుకోవాలని ఆశిస్తూ ప్రతి ఒక్కరూ అర్హులైన వారు ఈ దరఖాస్తు పెట్టుకొని ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆశిస్తూ మనకు ఈ అవకాశం కల్పించిన పెద్దలకు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# బయ్యారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గా విజయ్ కుమార్ బాధ్యతలు.



**తోవ్వ, బయ్యారం,మార్చ్ 26:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో ఇంచార్జ్ డాక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ సాగర్ తమ విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో జిల్లా అధికారులు డిఎంహెచ్ఓ మురళీధర్ చర్యలు తీసుకొని,ఆయన స్థానంలో డాక్టర్ విజయ్ కుమార్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆరోగ్య సమస్యలపై నిత్యం అందుబాటులో ఉండే విధంగా సేవలందిస్తామని ప్రతి ఒక్కరు వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చి తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. మండల కేంద్రంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు నిత్యం అందుబాటులో ఉంటారని వారి సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు.గతంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించి,బదిలీ పై బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లు వారు తెలిపారు.

# పేరుకే పరిమితమైన ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణం

## బస్ స్టేషన్ కి ప్రదక్షణ చేస్తున్న బస్సు.-అధికారులు ఉండరు- బస్సు ఆగదు..

## పునః ప్రారంభించిన అభివృద్ధికి ఆమడ దూరం-మునిసిపాలిటీ పరిధిలో.. ముప్పు తిప్పలు..

## బస్సు ఎక్కేవరుండారు..దిగేవారు వుండరు..

**తొవ్వ ,కేసముద్రం ,మార్చి 26:** పేరుకే ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణంగా మారిన వైనం కేసముద్రం మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి రోడ్ లో గల ఆర్టీసీ బస్టాండ్ కు 03 జూలై 2024 రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పునః ప్రారంభించారు. ఈ నేపథ్యంలో బస్టాండ్లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు కూర్చోవడం లేదు. బస్టాండు ఊరి చివరలో ఉండడం వలన ప్రయాణికులు ఇక్కడ ఎక్కేవారు ఉండారు.. దిగేవారు ఉండారు. కేవలం బస్సు బస్సు స్టేషన్ కి. ప్ర ప్రదక్షిణకు మాత్రమే నోచుకుంటుంది. పేరుకు బస్టాండు కనీసం అధికారి మాత్రం కానరాని వైనం గా మారింది. బస్సులు అలా వచ్చి ఇలా వెళ్తున్నాయే తప్పా బస్సు



ఆగడం లేదు. మున్సిపాలిటీ పరిధిలోని పూలే సెంటర్లో ప్రయాణికులు కూర్చుని బస్సు రాకకై ఎదురుచూసే పరిస్థితి నెలకొంటుంది.మరి పేరుకే ప్రయాణికుల కోసం బస్ స్టేషనా .. రాజకీయ స్వలాభం కోసమే బస్సులను ప్రారంభించారా అంటూ ప్రజలుచర్చించుకుంటున్నారు.




బస్టాండులో ప్రయాణికులు కూర్చుని బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా బస్టాండ్ లో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

గురువారం 27 మార్చి 2025 పేజీలు 2


## మాజీ సర్పంచ్ హత్య కేసులో నిర్లక్ష్యం

### సూర్యపేట డీఎస్పీ రవిపై వేటు

**సూర్యాపేట,మార్చి26:** సూర్యపేట డీఎస్పీ రవిపై వేటు పడింది. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాలలో ఇటీవల జరిగిన గ్రామ మాజీ సర్పంచి మెంచు చక్రయ్య గౌడ్ మర్డర్ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పోలీస్ ఉన్నతాధికారులు డీఎస్పీపై చర్యలు తీసుకున్నారు. ఆయనను డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేస్తూ ఐజీ సత్యానారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో నిర్లక్ష్యం వహించిన తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్ ను బదిలీ చేయగా ఎస్ఐకి మెమో జారీ చేశారు. సూర్యాపేట ఇన్ చార్జ్ డీఎస్పీగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.




## భయాందోళనలో ప్రజలు

రెండు రోజుల వ్యవధిలో 13 చోట్ల దొంగతనాలు జరిగి, లక్షల రూపాయల సొత్తును దోచుకుపోవడంపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉన్నా ఫలితం ఉండడం లేదు. రాత్రి వేళ పెట్రోలింగ్ పెంచినట్లు పోలీసులు చెబుతున్నా దొంగతనాలు నియంత్రణలోకి రావడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో తాళం వేసి ఉన్న ఎనిమిది ఇళ్లలోకి వెళ్లి భారీ ఎత్తున బంగారం, వెండి ఆభరణాలతోపాటు నగదు, బైక్, ఇతర విలువైన వస్తువులను ఎత్తుకుపోయారు. మంగళవారం అర్ధరాత్రి మానకొండూర్ మండలం అన్నారంలో నాలుగిళ్లలోకి వెళ్లి బంగారం, వెండి, నగదు, బైక్‌లను ఎత్తుకుపోయారు. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు రాత్రి గస్తీని పెంచాలని కోరుతున్నారు. పెట్రోలింగ్ వాహనంలో పోలీసులు తిరుగుతూ సైరన్ వేసుకుంటూ వెళుతున్నారు. దొంగలు ఆ సైరన్ విని పోలీసుల కంటపడకుండా చీకట్లో నక్కి పోలీసులు వెళ్లిన తరువాత వారి పనిని కానిచ్చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**కరీంనగర్ మార్చి 26**

దొంగలు బాబోయ్... దొంగలు... తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలు చేస్తున్నారు. జిల్లాలో రెండు రోజుల్లో 12 ఇళ్లలో, ఒక మిర్చి యార్డులో దొంగతనాలు జరిగాయి. లక్షల రూపాయల సొత్తును లూటీ చేశారు.

ఇళ్లలోకి చొచ్చుకెళుతున్న దొంగలు బంగారం, వెండి ఆభరణాలతోపాటు ద్విచక్రవాహనాలనూ ఎత్తుకుపోతున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రొఫెషనల్ దొంగల ముఠాలు ఒకే రకమైన చోరీలకు పాల్పడే అవకాశముంటుందని, బైక్‌లను ముట్టరని కొందరు పోలీసులు చెబుతున్నారు.

గంజాయి బ్యాచ్‌లే ఇటువంటి దొంగతనాలకు పాల్పడి ఉంటాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గంజాయికి బానిసలుగా మారిన కొందరు ముఠాలుగా ఏర్పడి డబ్బుల కోసం పగలంతా తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో చోరీలకు పాల్పడుతూ విలువైన వస్తువులు, బంగారం, వెండి, నగదును, బైక్‌లను ఎత్తుకుపోతున్నారని పోలీసుల్లో చెబుతున్నారు. రెండు గ్రామాల్లో జరిగిన ఘటనల్లో తాళం వేసిన ఇళ్లనే టార్గెట్ చేసుకుని చోరీలు చేస్తున్నారు.

ఒక వృద్ధురాలి ఇంటిలోకి వెళ్లి ఆమె మెడలోని పుస్తెలతాడును తెంపుకుని పారిపోయారు. ఒక ఇంటి ఆవరణలోని బైక్‌ను దొంగిలించారు. మరో చోట మిర్చియార్డులోకి వెళ్లి క్యాష్ కౌంటర్‌లోని 80 వేల నగదును ఎత్తుకుపోయారు.

# ఆదివాసి లేబరేషన్ టైగర్

## - ఆదివాసి ఆత్మబంధు కామ్రేడ్ కుంజ రామన్న - స్వగ్రామంలో 20 వ వర్ధంతి...

**మహబూబాబాద్ మార్చి 26 తొవ్వ:** ఉమ్మడి వరంగల్ జిల్లా పాఖాల కొత్తగూడ మండలంలోని మోకాళ్లపల్లి అనే గిరిజన గూడెంలో కోయతెగ నిరుపేద కుటుంబంలో కన్నయ్య, లచ్చుమ్మ దంపతులకు కుంజ రాము జన్మించాడు.



**ఆదివాసీ లిబరేషన్ టైగర్ ప్రస్థానం:**

జాతి మనుగడ, అస్తిత్వ పరిరక్షణకై ఆదివాసీ ప్రజా ఉద్యమాలే కాకుండా సాయుధ గెరిల్లా తరహా పోరాటమే శరణ్యమని భావించిన రాము స్వతంత్రంగా 2004, సెప్టెంబర్ 30న 'ఆదివాసీ లిబరేషన్ టైగర్స్' (ఎఎల్టీ) విప్లవ సంస్థని స్థాపించాడు. సామాజిక అసమానతలపై పోరాడుతున్న కామ్రేడ్ మారోజు వీరన్న (సిపియుఎస్ఐ)తో సమకాలికంగా రాము పని చేశారు. ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు గల షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాలను ఐక్యం చేస్తూ ప్రత్యేక పరిపాలన విధానాన్ని, స్వయం పరిపాలన ఆదివాసీలకే అందించాలని తద్వారా ఆదివాసీ సమాజం విద్య, ఉద్యోగ, రాజీకయ, ఆర్థిక రంగాలలో పురోగతి సాధించగలదని అందుకు ఆదివాసీ యువత నిర్విరామంగా పోరాటం చేయడం కోసమే ఆదివాసీ లిబరేషన్ టైగర్ ఆవిర్భవించిందని ప్రకటించాడు.

**ఆదివాసి సమాజం కోసం అలుపెరుగని పోరాటం :**

ఆదివాసీ సమాజం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడానికి పాలకులు, ప్రభుత్వ విధానాలే కారణమని షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా తమను తామే పరిపాలించుకోవడానికి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించాలంటే ప్రజా ఉద్యమాలు పరిష్కారం చూపవని, స్వయం పాలన ఉద్యమాలను నమ్మిన విప్లవోద్యమ వీరుడు కుంజ రాము. ప్రత్యామ్నాయంగా ఆదివాసీ గెరిల్లా పోరాటాలు తక్షణావసరమని చాటిన ఏకైక ఆదివాసీ విప్లవోద్యమ నాయకుడు కుంజ రాము.

**ఇతర కుల సంఘాలను సంఘటితం:**

ఉమ్మడి విప్లవ పార్టీలో మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనలను ఆకళింపు చెసుకొని జనశక్తి పార్టీలో తిరుగులేని విప్లవ నాయకుడిగా ఎదుగుతున్న తరుణంలో విప్లవోద్యమంలో ఏర్పడ్డ చీలికల్లో భాగంగా సిపిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతుండగా అరెస్టు కాబడి జైలుజీవితం గడిపిన సమరశీలి. శ్రామికుల, రైతుకూలీల న్యాయ పోరాటాన్ని నడిపించి, నవసమాజ స్థాపన కోసం భావసారూప్యత గల ఉద్యమ శక్తులను సమీకరించి, రాజ్యాధికారం సాధించాలంటే అణగారిన వర్గాల పోరాటాలు ప్రధాన భూమిక పోషించాలని భావించి, వివిధ కుల సంఘాలైన తుడుం దెబ్బ, మాదిగ దండోరా, డోలి దెబ్బ, మోకు దెబ్బ, పూసలకేక లాంటి అనేక కుల సంఘాలను సంఘటిత పర్చిన ఆదివాసీ యోధుడు.

**జల్ -జంగల్ జమీన్' కోసం 'మా ఊళ్లో మా రాజ్యం:**

తన 35 ఏళ్ల అజ్ఞాత జీవితంలో కామ్రేడ్ రాము ఆదివాసీ సమాజానికి స్వయంపాలన రావడం అసాధ్యమని ఆదివాసీ ఉద్యమ కెరటాలైన రాంజీ గోండు, కుమ్రంభీం, సోయం గంగులు లాంటి వీరయోధుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ఆదివాసీల జీవన నినాదమైన 'జల్ -జంగల్ జమీన్' కోసం 'మా ఊళ్లో మా రాజ్యం' అనే స్వయం పాలన కాంక్షతో పోరాడారు. భారత రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్ భూభాగమంతా స్వయం పాలన కింద ఉండాల్సింది. జాతి మనుగడ, అస్తిత్వ పరిరక్షణకై ఆదివాసీ ప్రజా ఉద్యమాలే కాకుండా సాయుధ గెరిల్లా తరహా పోరాటమే శరణ్యమని భావించిన రాము...

**కామ్రేడ్ రాము ఆశయం సజీవం:**

యువతను సమీకరించి ఉద్యమిస్తున్న తరుణంలో ఏఎల్టీ బలపడితే షెడ్యూల్డ్ ప్రాంతాలపై తమ ఆధిపత్యం చెల్లదని అప్పటి ప్రభుత్వం రాముపై నిఘా పెంచింది. ఏజెన్సీ ప్రాంతాలలో గల వనరులు %-% కొండ చీపుర్లు, తవిసి బంక, చిల్లగింజలు మొదలుకొని ఇసుక వరకు బాక్సైట్, మాంగనీసు, ఇనుప ఖనిజాల సంపదను కొల్లగొట్టడం వీలుపడదని గ్రహించిన ప్రభుత్వం ఆదివాసీ లిబరేషన్ టైగర్ దళాన్ని మట్టుబెట్టాలని తలచింది. 2005 మార్చి 27న వరంగల్, ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఎర్రమ్మ గుట్టలపై (కంబాలపల్లి ప్రాంతం)సమావేశమై ఉన్న సమయంలో పోలీసులు ఏకపక్షంగా జరిపిన కాల్పుల్లో రాము అసువులు బాసాడు. కామ్రేడ్ రాము స్ఫూర్తి, స్వయం పాలన నినాదం అనేక ఏజెన్సీ గ్రామాల్లో సజీవంగానే ఉంది.



# అమెరికాలో అవార్డు గెలుచుకున్న తెలుగుతేజం

## అంతర్జాతీయ స్థాయి సదస్సులో ప్రతిభచాటిన మాటేటి శ్రీతేజ

**దేశవ్యాప్తంగా అభినందనలు**

**మాటేటి వారి మూలాలు మహబూబాబాద్ జిల్లాలోనే**





**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి మార్చ్ 27:** అంతర్జాతీయ స్థాయి సదస్సులో ప్రతిభచాటి అగ్ర రాజ్యం లో అవార్డు గెలుచుకున్నారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన మాటేటి శ్రీతేజ్ అమెరికా దేశంలో జరిగిన మిస్సిస్సిప్పి 89వ వార్షిక సమావేశంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ఉత్తమ ఓరల్ ప్రెజెంటేషన్ విభాగంలో అవార్డును, నగదు బహుమతిని సాదించి మన రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పాడు. సోలనేషియస్ క్రాప్స్ ఇన్ఫెక్టింగ్ ఫైటో ప్లాస్మాస్, సీడ్ ట్రాన్స్ మిషన్ ఎపిడెమియోలాజికల్ ఇన్ సైట్స్ అనే అంశాన్ని ప్రదర్శించి, ప్రసంగించారు. అమెరికాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడమే అరుదైన అవకాశం కాగా.., అలాంటి విశ్వవేదికపై మన తెలంగాణతేజం తళుక్కున మెరవడం, అవార్డును సహితం స్వంతం చేసుకోవడంతో వివిధ రంగాల ప్రముఖుల నుండి, అనేక వర్గాల ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మాటేటి వారి మూలాలు మహబూబాబాద్ జిల్లాలోనే... మొదటి నుంచి చదువుకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే మాటేటి వారి కుటుంబం మూలాలు మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడురు మండలకేంద్రంలోనే ఉన్నాయి.

చిన్నగూడురుకు చెందిన పద్మశాలి కులానికి చెందిన వీరి కుటుంబం నేత వృత్తి కోసం, ఉపాధిని వెతుక్కుంటూ కాగజ్ నగర్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. శ్రీతేజ్ తండ్రి మాటేటి ఏకాంబ్రం బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్య ద్వారా విజ్ఞానాన్ని సాదించాలి, విజ్ఞానంతోనే జీవితంలో ఎదురైనా ప్రతి ప్రశ్నకు నిటారుగా నిలబడి సమాధానం చెప్పాలనే సంకల్పం వారిది. విద్యార్థిగా,యువకునిగా, విద్యావంతునిగా, ప్రభుత్వఉద్యోగిగా, ఉద్యోగసంఘాల నాయకునిగా ఏ..దశలోనూ గుంపులో గోవిందలా.., కాకుండా తనకంటూ ఓ..ప్రత్యేకమైన గుర్తింపును సాదించిన ప్రతిభాశాలి ఏకాంబ్రం. ప్రస్తుతం వారు గిరిజనసంక్షేమ గురుకులాల విభాగంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా హైదరాబాద్ లో ఉన్నత ఉద్యోగంలో ఉన్నారు. మాటేటి ఏకాంబ్రం-పద్మజ దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం కాగా పెద్దకుమారుడు శ్రీకర్ హైదరాబాద్ లో గుగూల్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్నారు. రెండవ కుమారుడు శ్రీతేజ్ అంతర్జాతీయ స్థాయి సదస్సులో ప్రతిభ చాటి మన తెలంగాణ రాష్ట్రానికి మంచి గుర్తింపును సాదించిపెట్టారు.

**శ్రీతేజ్ విద్యాభ్యాసం సాగిందిలా...**

శ్రీతేజ్ తండ్రి మాటేటి ఏకాంబ్రం ఉద్యోగరీత్యా పలుప్రాంతాల్లో పనిచేయాల్సి రావడంతో ఆయన విద్యాభ్యాసం కూడా పలుప్రాంతాల్లో సాగింది. ప్రాథమిక విద్యాభ్యాసం కుమరంభీం జిల్లాలోని ఆసిఫాబాద్ లో, ఆ..తర్వాత ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ వరంగల్ లో ఎనిమిదవతరగతి వరకు చదివారు. తొమ్మిది, పదవ తరగతులు ఎస్ఆర్ పాఠశాలలో చదివారు. ఇంటర్మీడియట్ శ్రీచైతన్య బాచుపల్లిలో, డిగ్రీ అగ్రికల్చర్ బిఎస్సీ పంజాబ్ లోని లౌల్లి ప్రొఫేషనల్ యూనివర్సిటీలో పూర్తి చేసాడు. సంవత్సరంపాటు హైదరాబాద్ లో ఉద్యోగం చేసాడు. ఆ..తర్వాత ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ పలక్ నా లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసాడు. అదే యూనివర్సిటీలో రెండు సంవత్సరాలపాటు ఉద్యోగం చేసాడు. అమెరికాలోని మిస్సిస్సిప్పి యూనివర్సిటీ రూ.60లక్షల ఫెలోషిప్ మంజూరు చేసి రిసెర్చ్ కోసం ఆహ్వానించడం జరిగింది. గతంలోనూ ఇటలీలోని దోహాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులోనూ శ్రీతేజ్ పాల్గొని ప్రసంగించారు. ఇంత చిన్నవయస్సులోనే వివిధ సందర్భాలు, సమావేశాల కోసం శ్రీతేజ్ 18దేశాలలో పర్యటించారు..

**ఆసక్తి, నూతన ఆలోచనలతో...**

ఎదగాలంటే ఎంచుకున్న రంగం పట్ల ఆసక్తి ఉండాలి, నూతన ఆలోచనలు ప్రతిక్షణం మనసులో కదులుతుండాలి అనేది శ్రీతేజ్ కు ఆయన తండ్రి ఏకాంబ్రం చెప్పిన తొలిపాఠం, ఆ..పాఠమే శ్రీతేజ్ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుంది... తల్లిదండ్రుల ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా ఆదర్శవంతంగా మాటేటి శ్రీతేజ్ ముందుకు సాగాలని, ఆయన భవిష్యత్తు మరింత తేజోవంతంగా ఉండాలని ఎంచుకున్న రంగంలో మరిన్ని మైలురాళ్లను దాటుకుంటూ, ఉన్నతశిఖరాలను అధిరోహించాలని కోరుకుందాం.

## ఘనంగా సాంబశివుడి 14వ వర్ధంతి

**యాదాద్రి జిల్లా: వలిగొండ :తొవ్వ ప్రతినిధి :మార్చి 26**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం లో మావోయిస్టు నేత కోనపురి సాంబశివుడు 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి పాల్గొని వారి స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో క్రియాశీలకంగా ఉండాల్సిన వ్యక్తులు భౌతికంగా దూరం అవడం బాధాకరమని అన్నారు కొనపురి సోదరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, గొర్రెల మేకల పెంపకం దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కవిత, బి ఆర్ఎస్ నాయకులు సాంబశివుడి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సకాలంలో ధ్రువ పత్రాలు ఇవ్వండి

**ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు**



**అల్లూరి జిల్లా చింతపల్లి. తొవ్వ ప్రతినిధి (ప్రశాంత్) మార్చి 26 :** చింతపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు ఎంపీడీవో తహసిల్దారు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు

ఈ సమావేశానికి డిప్యూటీ తహసిల్దారు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు డిజిటల్ అసిస్టెంట్ సమావేశం ఏర్పాటు చేసి సచివాలయాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా సిబ్బంది అందరూ కలిసి మెలిసి జనన కుల మరణ పెళ్లిధ్రువపత్రాలు సకాలంలో అందజేయాల్సిందిగా తప్పులు లేకుండా జారీ చేయాల్సింది ఆదేశించడం జరిగింది . ప్రభుత్వ సర్వేలు ఏమి వచ్చినాను అందరూ పాల్గొని సకాలం పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది

## మంచాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**తొవ్వ ,మంచాల ,మార్చ్ 26:**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు వేడుకలు నిర్వహించారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి యూసుఫ్ ఆరుట్ల గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్ గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్ అంతటి రాజు గౌడ్ బుట్టి క్రిష్ణ కంబాలపల్లి బుగ్గరాములు వస్పరి కుమార్ తలారి క్రిష్ణ కోరే శ్రీను భాస్కర్ (రైనా),ఆర్ల శ్రీకాంత్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.జానీ పాషా ఎండి ఫయాజ్ మరియు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 28న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి రాక

**తొవ్వ,నర్సింహులపేట, మార్చి. 26**

మండలంలోని లోక్యా తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పెరంబుదూర్ శ్రీనివాస స్వామి పదవీ విరమణ అభినందన సభ ఈ నెల 28 శుక్రవారం రోజున నర్సింహులపేట మండలకేంద్రం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో జరిగే ఈ కార్యమానికి నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హాజరు కానున్నారని పి ఆర్ టి యు నర్సింహులపేట మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణ చందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు సూచన**

**అమరావతి,మార్చి26:** టూరిజం అభివృద్ధి గురించి తాను ఆనాడు చెబితే ఎద్దేవా చేశారని, కానీ ఇప్పుడు అంతా గుర్తుకు చేసుకుని, తనవాదనకు బలం చేకూర్చారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చెప్పిన మాటలను 30 ఏళ్ల తర్వాత తెలంగాణ అసెంబ్లీలో గుర్తు చెయ్యడం సంతోషం అన్నారు. గతంలో ఏ ఇజం లేదు టూరిజం ఒక్కటే అని తాను మాట్లాడితే తీవ్ర విమర్శలు చేశారన్నారు.. కలెక్టర్ల సమావేశంలో ఈ అంశాన్నే ప్రస్తావించారు సీఎం.. టూరిజంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు..తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ కలెక్టర్ల సదస్సులో రెండో రోజు చర్చ జరిగింది.. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టూరిజంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రస్తావించారు.. ఇప్పుడు సమాజంలో ఏ ఇజం లేదు.. ఉన్నదంతా టూరిజమే అని నాడు చంద్రబాబు అనేవారు అంటూ చెప్పుకొచ్చారు కూనంనేని.. చంద్రబాబు నాడు ఇజంపై చెప్పిన మాటే నిజం అంటూ తెలంగాణ సభలో అభిప్రాయపడ్డారు ఎమ్మెల్యే కూనంనేని.. అయితే, పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో టూరిజం అంశంపై మాట్లాడుతూ ప్రస్తావించారు సీఎం చంద్రబాబు..